రాగం :
తాళం :

రచన : డా॥ ఆచార్య తిరుమల
సంగీతం :
గానం :

# 63. సరస సద్గుణ చంద్ర !

సరస సద్గుణ చంద్ర !
ఓ రాఘవేంద్రా !
యతిరాజ ! సురతేజ !
ఓ కీర్తి సాంద్రా ॥సరస॥

విజ్ఞాన గంధమా!
విద్యా ప్రబంధమా!
దైవమా ! ధ్యేయమా !
దివ్యావతారమా ॥సరస॥

కష్టాలు నష్టాలు
కడతేర్చు స్వామివి
ఆశ్రితజన మందార
నన్నేలు దయగొని ॥సరస॥

వీణా స్వర లోల !
వరదాన శీలా !
కీర్తింతురా నీదు
దివ్య చరితను భక్తి ॥సరస॥